ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -93 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 22జులై 2026

# ప్రధాని నివాసం ముందు
# కాంగ్రెస్ ఆందోళన

## రాహుల్ సహా కాంగ్రెస్ నేతల అరెస్ట్



**కాంగ్రెస్ ధర్నాతో స్వల్ప ఉద్రిక్తత**

**అరెస్ట్ చేసి తరలించిన పోలీసులు**

**రాహుల్ గాంధీ మాట మార్చారు**

**: కేంద్రమంత్రి జితేంద్ర సింగ్**

**న్యూఢిల్లీ,జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసం ముందు ఆందోళన చేసిన రాహుల్ గాంధీ.. కాంగ్రెస్, మిత్రపక్షాల ఎంపీలను పోలీసులు మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. మందిర్ మార్గ్ పోలీసు స్టేషన్‌లో ఉన్న ఎంపీలను కలిసేందుకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్ పర్సన్ సోనియా గాంధీ వెళ్లారు. అయితే, పోలీసులు సోనియాగాంధీని లోపలికి అనుమతించలేదు. భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. సోమవారం జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్, మిత్ర పక్షాల ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు. మిగతా 2లో.



# నీట్ పేపర్ లీక్ మహా పాపం



**నీట్ పేపర్ లీక్ దోషులకు అత్యంత కఠిన శిక్ష విధించాలన్న ప్రధాని మోదీ**

**పరీక్షల నిర్వహణకు పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించాలని సూచన**

**పార్లమెంటు ముట్టడికి యత్నించిన విద్యార్థులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం**

**విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆందోళనకారుల డిమాండ్**

**నిరసనకారులతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చర్చలు.. కొనసాగుతున్న ఉత్కంఠ**

**న్యూఢిల్లీ,జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని ఆయన పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను నిరోధించడం జాతీయ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఇవాళ జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం మిగతా 2లో.




## 'తల్లికి వందనం' నేడే

**తొలి విడతలో ఈ రోజు 64.76 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి**

**తల్లుల బ్యాంకు ఖాతాల్లో 13 వేల చొప్పున జమ చేయనున్న ప్రభుత్వం**

**ఆగస్టు 30న రెండో విడత అమలు**

**అమరావతి,జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):**
విద్యార్థుల చదువు వారి కుటుంబాలకు భారం కాకూడదన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం రెండో ఏడాది నిధుల విడుదలకు ప్రభుత్వం సిద్ధమైంది. బుధవారం ఉదయం నుంచే నిధుల విడుదల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ సారి రెండు విడతలుగా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. మిగతా 2లో.

# ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్..



**దావోస్‌లో కుదిరిన ఒప్పందానికి కార్యరూపం**

**ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ భేటీ**

**మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం**

**ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య కుదిరిన కీలక భాగస్వామ్యం**

**అమరావతి,జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. రాష్ట్రంలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక, పర్యాటక మిగతా 2లో.

# పోలవరాన్ని గాలికి వదిలేసిన జగన్

**ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేశారు**

**మీడియా సమావేశంలో మంత్రి నిమ్మల**



**అమరావతి,జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):**
2019లో తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదని... కానీ గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలన వల్ల ప్రాజెక్టు తీవ్రంగా నష్టపోయిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా 2లో.

# మంగళగిరిలో నారా లోకేశ్ 'పట్టా'భిషేకం

**మంగళగిరిలో 1331 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ**

**'మన ఇల్లు మన లోకేశ్' కార్యక్రమానికి శ్రీకారం**

**సుమారు 7.30 గంటల పాటు నిలబడే పట్టాలు అందించిన మంత్రి లోకేశ్**

**లబ్ధిదారులకు పట్టాతో పాటు నూతన వస్త్రాలు బహూకరణ**

2లో.






# ఎల్‌నినో ప్రభావంతో ప్రభుత్వం అప్రమత్తం

**ప్రత్యామ్నాయ ప్రయత్నాల్లో ఉన్నాం**

**వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు సమిష్టిగా కృషి**

**కంటింజెన్సీ ప్రణాళికలను అమలు చేయాలి**

**హన్మకొండ కలెక్టరేట్‌లో సమీక్షించిన మంత్రి పొంగులేటి**

**హన్మకొండ,జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో ఎల్‌నీనో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ మిగతా 2లో.

# వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు**

**ఉత్సవానికి హాజరైన సిఎం సతీమణి**

**హైదరాబాద్,జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):**
బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణోత్సవానికి సిఎం రేవంత్ సతీమణి కూతురుతో కలిసి హాజరయ్యారు. అమ్మవారి



మొక్కులు తీర్చుకున్నారు. మాజీమంత్రి తలసాని కూడా హాజరయ్యారు. వీరి రాకతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన మిగతా 2లో.



# ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్..

**మొదటిపేజీ తరువాయి**

శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిపిన చర్చల సందర్భంగా ఏపీలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ ఒప్పందాన్ని ఆచరణలోకి తీసుకురావడంలో భాగంగా యూఏఈ ప్రతినిధులు అమరావతికి వచ్చారు. ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక పూర్తిస్థాయి వ్యాల్యూచైన్ ఏర్పాటు చేయాలని యూఏఈ నిర్ణయించింది. దీనికోసం ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య అధికారికంగా భాగస్వామ్యం కుదిరింది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో అధికంగా పండే మామిడి, అరటి, కోకో వంటి ఉద్యాన ఉత్పత్తులను శుద్ధి చేసి, నాణ్యతా ప్రమాణాలతో ప్యాక్ చేసి, అంతర్జాతీయ మార్కెట్లకు తరలించేందుకు అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోని రైతులకు మేలు చేయడంతో పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కీలక సమావేశంలో యూఏఈ ప్రతినిధులతో పాటు రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖల ఉన్నతాధికారులు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఈడీబీ) అధికారులు పాల్గొన్నారు.

# 'తల్లికి వందనం' నేడే

**మొదటిపేజీ తరువాయి**

ఇప్పటికే యూడైస్ ద్వారా నమోదైన విద్యార్థులకు తొలి విడత బుధవారం నిధులు జమచేయనున్నారు. ఇక, ఈ ఏడాదే కొత్తగా స్కూళ్లలో చేరిన విద్యార్థులకు రెండో విడతలో ఆగస్టు 30న పథకాన్ని అమలు చేస్తారు. తొలి విడతలో 64.76 లక్షల మంది విద్యార్థులకు నిధులు అందనున్నాయి. బుధవారం నుంచి మూడు రోజుల పాటు నిధుల జమ ప్రక్రియ కొనసాగుతుంది. ఇంకా వివరాలు ధృవీకరించాల్సిన విద్యార్థులు, ఒకటో తరగతి, ఇంటర్ ఫస్టియర్‌లో చేరేవారికి రెండో విడతలో నిధులు విడుదల చేస్తారు. మొత్తం ఈ ఏడాది 67.47 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేయాలని పాఠశాల విద్యాశాఖ అంచనా వేసింది. 42.7 లక్షల మంది తల్లుల ఖాతాల్లో ఈ నగదు జమ కానుంది. దీనికిగాను ప్రభుత్వం రూ.10,121 కోట్లు వెచ్చిస్తోంది. ఒక్కో విద్యార్థికి రూ.15 వేలను ఈ పథకంలో కేటాయించారు. అయితే, ఆయా పాఠశాలల నిర్వహణ కోసం రూ.2 వేలు మినహాయించి.. రూ.13 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలున్నా ఒక్కరికే 'అమ్మఒడి' అమలు చేయగా, కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలుంటే అంతమందికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది. దీం తో గత ప్రభుత్వంతో పోలిస్తే దాదాపు రెట్టింపు నిధులను ప్రభుత్వం కేటాయించాల్సి వస్తోంది.

# వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**మొదటిపేజీ తరువాయి**

ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని గ్యాలరీలో తమతో సమానంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరుతాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం బ్జడెట్ కేటాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ కేటాయించామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మహిమగల బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం.. లోకకల్యాణం కోసం ఘనంగా జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గతంలో ఎన్నో విపత్తులు ఎదుర్కొన్నామని.. ఎన్‌లినోను కూడా ఎదుర్కుంటామన్నారు. అమ్మవారి కృపాకటాక్షంతో వర్షాలు కురుస్తాయని చెప్పారు. సంవృద్ధిగా వర్షాలు పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆషాఢమాస బోనాలు ఘనంగా జరిగేలా దేవాదాయ శాఖ తరఫున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్ని ఏర్పాట్లు చేసినా చిన్న చిన్న ఇబ్బందులు జరుగుతుంటాయని.. వాటిని అధిగమించి అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ర మీద ఉండాలని, సుఖశాంతులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# పోలవరాన్ని గాలికి వదిలేసిన జగన్

**మొదటిపేజీ తరువాయి**

ఇప్పుడిప్పుడే రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు గాడిన పడుతున్నాయని పేర్కొన్నారు. సచివాలయంలో జలవనరుల శాఖపై ఈరోజు ఆయన శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టులు, వాటి తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు వెల్లడించారు. 2014-19 మధ్యకాలంలో పోలవరం పనులు వేగంగా జరిగి 72 శాతం మేర పూర్తయ్యాయని, అయితే జగన్ 'ఒక్క ఛాన్స్' అంటూ వచ్చి రివర్స్ టెండరింగ్ పేరుతో తీవ్ర నష్టం చేశారని విమర్శించారు. కాంట్రాక్టు ఏజెన్సీలను రద్దు చేయవద్దని ఎంతమంది హెచ్చరించినా వినకుండా, 17 నెలల పాటు పనులను నిలిపివేశారని మండిపడ్డారు. దీని ఫలితంగానే 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రమ్‌వాల్ పూర్తిగా దెబ్బతిన్నదని నిపుణులు స్పష్టం చేశారని తెలిపారు. ఆఖరికి పోలవరం నిర్వాసితులను కూడా గత ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు.
ధ్వంసమైన జలవనరుల రంగాన్ని పునర్నిర్మించి పూర్వ స్థితికి తీసుకువస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 36 ప్రధాన ప్రాజెక్టులను ఏ స్థాయిలో పూర్తి చేస్తామనే దానిపై స్పష్టమైన కార్యాచరణను వివరించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు తాగు, సాగు నీటిని సరఫరా చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

# సీజేపీ ఆందోళనలు.. విద్యార్థులతో చర్చలకు కేంద్రం సిద్ధం!

**న్యూఢిల్లీ, జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):** నీట్ ప్రశ్నపత్రం లీక్, విద్యా వ్యవస్థలో లోపాల నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సోమవారం చేపట్టిన 'చలో పార్లమెంట్' యాత్ర ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో సీజేపీ ఆందోళనకు శాంతియుత పరిష్కారం చూపే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో విద్యార్థి ప్రతినిధులతో చర్చలకు సిద్ధమని కేంద్రం ప్రకటించినట్లు సమాచారం.
ఈ సమస్యలకు చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అందుకోసం ఆ దిశగా చర్యలు చేపట్టింది. విద్య మంత్రిత్వ శాఖ లేదా ఉన్నతాధికారుల స్థాయిలో విద్యార్థులతో సమావేశం నిర్వహించే ఆస్కారం ఉందని తెలుస్తోంది. దీంతో నీట్ నిర్వహించే చీూా పరీక్షా వ్యవస్థలో పారదర్శకతతో పాటు సంస్కరణల దిశగా ముందడుగు పడనుంది. సోమవారం చలో పార్లమెంట్ యాత్రలో విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని మంగళవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డా పరామర్శించారు. అనంతరం విద్యార్థులతో కేంద్రం చర్చలకు సుముఖంగా ఉందనే ప్రచారం ప్రారంభమైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్, పోటీ పరీక్షల్లో అవకతవకలతో పాటు పేపర్ లీకేజీ వ్యవహారంపై విద్యార్థి లోకం భగ్గుమంది. దీంతో జాతీయ స్థాయిలో విద్యార్థుల నిరసనలు, నిరాహార దీక్షలు ఉధృతమయ్యాయి. దాంతో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి 'చర్చల కోసం తలుపులు తెరిచే ఉన్నాయని' కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మరో వైపు ఈ అంశంపై ప్రధాని మోదీకి విద్యావేత్తలతో పాటు సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ లేఖ రాసిన సంగతి తెలిసిందే.

# ప్రధాని నివాసం ముందు కాంగ్రెస్ ఆందోళన

**మొదటిపేజీ తరువాయి**

ఈ నిరసనలు ఉద్రిక్తతకు దారి తీయటంతో పోలీసులు బలవంతంగా వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాహుల్, ఖర్గే, ప్రియాంకలను అరెస్ట్ చేసి బలవంతంగా తరలించారు. ఇకపోతే మంగళవారం ఈ నిరసనలు పొలిటికల్ టర్న్ తీసుకున్నాయి. కాంగ్రెస్ నేతలు ప్రధాని నరేంద్రమోడీ నివాసం ముందు ధర్నా చేశారు. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున ఖర్గే, కర్ణాటక, కేరళ సీఎంలు డీకే శివకుమార్, సతీషన్‌లు కూడా ఈ ధర్నాలో పాల్గొన్నారు. విద్యార్థులపై దాడికి నిరసనగా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని పిలుపునిచ్చారు. అయితే కాంగ్రెస్ ధర్నా చేసిన ప్రాంతాన్ని పోలీసులు ఖాళీ చేయించారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీను అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, కర్ణాటక, కేరళ సీఎంలు డీకే శివకుమార్, సతీషన్‌తో పాటు ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని బస్సుల్లో తరలించారు. రాహుల్ గాంధీ, ప్రియాంకను పోలీసులు వేర్వేరు స్టేషన్లకు తరలించారు. ఈ క్రమంలో మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో వున్న ప్రియాంకా గాంధీ వాద్రాను కలిసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ



అక్కడికి చేరుకున్నారు. తొలుత ఆమెను లోపలికి పంపేందుకు పోలీసులు నిరాకరించారు. ఆ తర్వాత కాసేపటికి లోపలికి పంపడంతో ప్రియాంకను ఆమె కలిశారు. ఇదిలా ఉండగా.. రాహుల్‌ను మోడల్ టౌన్‌లోని ఛత్రసాల్ స్టేడియానికి పోలీసులు తరలించినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అంతకుముందు కాంగ్రెస్ ధర్నా వద్దకు వచ్చిన కేంద్ర సహాయ మంత్రి, ప్రధాని కార్యాలయ బాధ్యతలు చూస్తున్న జితేంద్ర సింగ్, కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్.. రాహుల్‌తో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కేంద్రం ముందు రాహుల్ ప్రధానంగా రెండు డిమాండ్లు ఉంచారు. ఎట్టిపరిస్థితుల్లో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నిన్న విద్యార్థులపై లాఠీఛార్జి చేసిన ఘటనపై పార్లమెంటు ఉభయ సభల్లో కేంద్రం స్పందించాల్సిందేనని పట్టుబట్టారు. ఈ విషయంలో
ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చే వరకు తాము ఈ ఆందోళనలు ఆపేది లేదని, ఇక్కడి నుంచి కదిలేది లేదని రాహుల్ తేల్చి చెప్పారు. ఆ తర్వాత ఢిల్లీ పోలీసులతో పాటు ఆర్‌పీఎఫ్, ఆర్ఏఎఫ్ బలగాలు భారీగా మోహరించి ప్రధాని నివాసం ముందు ధర్నా చేస్తున్న నేతలందరినీ అదుపులోకి తీసుకోవడంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. డిమాండ్లపై రాహుల్‌గాంధీ మాట మార్చారని కేంద్రమంత్రి జితేంద్రసింగ్ విమర్శించారు. రాహుల్ సహా కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోకముందు మీడియాతో ఆయన మాట్లాడారు. 'నీట్ అంశంపై లోక్‌సభలో చర్చించాలని తొలుత రాహుల్ కోరారు. దానిపై హామీ ఇస్తే ధర్నా విరమిస్తామన్నారు. పార్లమెంట్‌లో చర్చిస్తామని హామీ ఇచ్చాం. ఇప్పుడు మాట మార్చి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతున్నారు. ప్రతిపక్ష నేత హోదాలో ఇలా మాట మార్చడం సరికాదు. రాహుల్ ప్రవర్తన, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. యాగీ చేయడమే ఆయన ఉద్దేశం. రాజకీయ లబ్ది కోసమే రాహుల్ ప్రయత్నిస్తున్నారు. మా ప్రభుత్వం యువతకు అన్యాయం చేయదు'అని జితేంద్రసింగ్ అన్నారు.

# మంగళగిరిలో నారా లోకేశ్ 'పట్టా'భిషేకం

**మంగళగిరిలో 1331 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ**

**'మన ఇల్లు మన లోకేశ్' కార్యక్రమానికి శ్రీకారం**

**సుమారు 7.30 గంటల పాటు నిలబడే పట్టాలు అందించిన మంత్రి లోకేశ్**

**లబ్ధిదారులకు పట్టాతో పాటు నూతన వస్త్రాలు బహూకరణ**

**మంగళగిరిజూలై 21, (రిపబ్లిక్ న్యూస్):** మంగళగిరి నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన 'మన ఇల్లు మన లోకేశ్' కార్యక్రమం మంగళగిరిలో ఓ పండుగలా జరిగింది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా తొలిరోజు 1331 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను అందజేశారు.
మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైన పట్టాల పంపిణీ సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగింది. లబ్ధిదారుల 'పట్టా'భిషేకం అనదగ్గ ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ దాదాపు ఏడున్నర గంటల పాటు నిలబడే ఉండడం



విశేషం. ప్రతి లబ్ధిదారుడికి ఆయనే స్వయంగా పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.
పట్టా పత్రాలతో పాటు లబ్ధిదారులందరికీ నూతన వస్త్రాలను కూడా మంత్రి లోకేశ్ బహూకరించారు. సుదీర్ఘ సమయం పాటు ఒకేచోట నిలబడి ఓపికగా పట్టాలు పంపిణీ చేయడంపై కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు, ప్రజలు ప్రశంసలు తెలిపారు.

# నీట్ పేపర్ లీక్ మహా పాపం

**మొదటిపేజీ తరువాయి**

అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేని పటిష్ఠమైన (ఫుల్‌ప్రూఫ్) వ్యవస్థను నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధాని కోరినట్లు రిజిజు తెలిపారు. చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతుగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ఉండాలని ప్రధాని కోరారు. అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా పార్లమెంటులో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం ఎంపీలందరిపైనా ఉమ్మడి బాధ్యత ఉందని మోదీ అన్నట్లు రిజిజు వివరించారు.
నీట్ కుంభకోణంపై విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న పార్లమెంటు వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన వందలాది మంది విద్యార్థులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీఛార్జ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను 'బొద్దింకలతో' పోల్చిన వ్యాఖ్యల నేపథ్యంలో ఏర్పడిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తోంది. నీట్ పేపర్ లీక్ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, నిందితుల అరెస్టులకు దారితీసిందని ప్రధాని చెప్పినట్లు రిజిజు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే తిరిగి పరీక్ష నిర్వహించామని మోదీ నొక్కిచెప్పారన్నారు. మరోవైపు ఈ ఉద్యమానికి మద్దతుగా 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులపై పోలీసుల దమనకాండను చూశాక, ఆసుపత్రి నుంచే తన దీక్షను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు.
ఇదిలా ఉంటే.. తమను ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో తమ నేతలు సమావేశమై డిమాండ్లతో కూడిన లేఖను సమర్పించారని సీజేపీ తెలిపింది. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని అంగీకరించిన నడ్డా, చర్చల ప్రతిపాదన నిరసనకారుల నుంచే వచ్చిందని స్పష్టం చేశారు.

# ఎల్‌నినో ప్రభావంతో ప్రభుత్వం అప్రమత్తం

**మొదటిపేజీ తరువాయి**

చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రవాణా / బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఎల్‌నీనో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, కంటింజెన్సీ ప్రణాళికల అమలుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్‌నీనో పరిస్థితుల నేపథ్యంలో వర్షాభావ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, కంటింజెన్సీ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాభావ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించగా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను నియమించినట్లు తెలిపారు. వ్యవసాయం, తాగునీటి లభ్యత, భూగర్భ జలాలు, వర్షాభావ పరిస్థితులపై ప్రత్యేక అధికారులు నివేదికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తారని చెప్పారు. సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి అవసరమైన సహాయం కోరనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. కోతుల బెడద నివారణ చర్యలపైనా రైతులకు సూచనలు ఇవ్వాలని అన్నారు.
దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ప్రతిరోజూ పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఏదైనా లోపం తలెత్తితే




24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాదుల ద్వారా తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. దేవాదుల, సాగునీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ సమన్వయాన్ని ములుగు జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎల్‌నీనో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాల నేపథ్యంలో రైతులకు తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా లెమన్ గ్రాస్ వంటి ఆదాయాన్ని అందించే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో పశుసంవర్ధక రంగానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి అవసరాలకు సరిపడా నీటి లభ్యతపై వెంటనే సమగ్ర నివేదికలు సిద్ధం చేసి అందించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పైస్థాయి అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు ప్రణాళికతో చర్యలు
చేపట్టడం ద్వారానే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడగలమని మంత్రి అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సామాజిక బాధ్యతతో పనిచేస్తే వర్షాభావ పరిస్థితులను విజయవంతంగా అధిగమించవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, దొంతి మాధవ రెడ్డి, కడియం శ్రీహరి, కె.ఆర్. నాగరాజు, డా. మురళి నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మిాసాల ప్రకాశ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
బుధవారం 22జులై 2026

# మహిళలపై దాడులు అమానుషం

## వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం -మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం











**అనంతపురం ప్రతినిధి, జూలై 21,( రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో మహిళలపై దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు జరగడం అత్యంత అమానుషమని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం పేర్కొంది. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం నగరంలోని అంబేద్కర్ కూడలి వద్ద భారీ ధర్నా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళల భద్రతను కాపాడాలని, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు.

**హోం మంత్రి తన శాఖపై నియంత్రణ కోల్పోయారు**

ధర్నా అనంతరం వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, డిప్యూటీ మేయర్ వాసంతి, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ మేయర్ వసీం, రాష్ట్ర బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని వారు ఆరోపించారు. మహిళలపై దాడులు, హత్యలు, లైంగిక వేధింపులు, భూకబ్జాలు, బెదిరింపులు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నేరాలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు భయాందోళనల మధ్య జీవిస్తున్నారని, అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలకు అడ్డుకట్ట పడడం లేదని తీవ్రంగా విమర్శించారు. అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు అధికార పార్టీ నాయకుల దాడులు, బెదిరింపులు, భూకబ్జాలు జరుగుతున్న కూటమి ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు. నేరాలు పెరుగుతున్నా పోలీసు యంత్రాంగం సమర్థంగా వ్యవహరించడం లేదని, చట్టంపై ప్రజల్లో నమ్మకం పోయిందన్నారు.రాష్ట్ర హోంమంత్రి తన శాఖపై నియంత్రణ కోల్పోయారని , మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

**మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలం**

గుంటూరులో మహిళపై జరిగిన దాడి ఘటనను నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం చేయడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర హోంమంత్రి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మంత్రి నారా లోకేష్ బాధిత మహిళను స్వయంగా పరామర్శించి క్షమాపణ చెప్పాలని కోరారు.మహిళలపై దాడులు, వేధింపులు, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో మహిళలకు భద్రత కల్పించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు ప్రభుత్వం తీరులో మార్పు రాకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మహిళల హక్కులు, భద్రత కోసం వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ మహిళా నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్-నినోపై అప్రమత్తం

## తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు

## అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం



**అనంతపురం/రాప్తాడు,జూలై 21,( రిపబ్లిక్ న్యూస్):** ఎల్–నినో ప్రభావం నేపథ్యంలో రాప్తాడు నియోజక వర్గంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పార్టీ మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.

**వర్షాలు కురవని పరిస్థితిలో ప్రత్యామ్నాయ కార్యాచరణ**

ఈ సందర్భంగా మూడు మండలాల్లో భూగర్భజలాల పరిస్థితి, వర్షాభావ సూచనలు, తాగునీటి లభ్యతపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతపురం రూరల్ మండలంలోని పాపంపేట, కక్కలపల్లి, అక్కంపల్లి, చియ్యేడు, కృష్ణంరెడ్డిపల్లి గ్రామాలు, ఆత్మకూరు మండలంలోని పి.సిద్ధరాంపురం, ఆత్మకూరు బీసీ కాలనీ, రాప్తాడు మండలంలోని గంగలకుంట, రాప్తాడు గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నట్లు అధికారులు వివరించారు. వర్షాలు ఆశించిన మేర కురవని పరిస్థితి ఎదురైతే అమలు చేయాల్సిన ప్రత్యామ్నాయ కార్యాచరణను ఇప్పటినుంచే సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరమైతే బోర్లలో పైపులను మరింత లోతుకు దించడం, కొత్త బోర్లు తవ్వించడం, తాగునీటి సరఫరాకు అవసరమైన నిధులను ముందుగానే సమకూర్చుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
గ్రామాల్లో తాగునీటి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, సమస్యలు గుర్తించిన వెంటనే అధికారులకు లేదా తన దృష్టికి తీసుకురావాలని పార్టీ నాయకులకు సూచించారు. సమస్య తీవ్రరూపం దాల్చే వరకు వేచి చూడకుండా ముందస్తుగా పరిష్కార చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# సీమ" కు నీళ్లు ఇవ్వకుండా "రాజ" కీయాలు

## ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది

## మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



**అనంతపురం సంక్షేమం, జూలై 21,(రిపబ్లిక్ న్యూస్):** రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పరిరక్షణ కోసం టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు.

**ప్రాజెక్టులు నిలిచిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని, గ్రేటర్ రాయలసీమ కోసం ప్రజలు, రైతులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.హంద్రీనీవా కాలువ లైనింగ్ పనుల్లో నాసిరకం నిర్మాణాలు జరిగాయని, వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని తెలిపారు. అందులో భాగంగా రాయలసీమ ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ అమరావతి అభివృద్ధిపైనే కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని విమర్శించారు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు–నగరి వంటి ప్రాజెక్టులు నిలిచిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.కృష్ణా, తుంగభద్ర జలాల పంపిణీ, ఆల్ మట్టి ఎత్తు పెంపు, తెలంగాణలో చేపడుతున్న ప్రాజెక్టుల వల్ల భవిష్యత్తులో రాయలసీమకు నీటి కొరత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అవసరమైన పర్యావరణ అనుమతులు రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డుపడుతున్నారన్నారు.

**పయ్యావుల కేశవ్ వ్యక్తిగత విమర్శలు మానుకో**

వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, ప్రస్తుతం ఆ పనులను నిలిపివేసి రైతులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు ఇప్పటికే భారీగా నిధులు వెచ్చించినా, పనులను నాసిరకంగా నిర్వహిస్తూ రైతుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వ్యక్తిగత విమర్శలు మానుకుని రాయలసీమ ప్రజల సమస్యలపై స్పందించాలని సూచించారు. తాగునీరు, సాగునీటి కోసం ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి బెదిరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, కమిషన్లు లేకుండా ప్రభుత్వంలో పనులు జరగడం లేదన్నారు.హంద్రీనీవా పరిరక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉమ్మడి జిల్లా రైతులు, కార్యకర్తలు, నాయకులకు విశ్వేశ్వరరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన ముఖ్యం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. రాజశేఖర్



**అనంతపురం క్రైమ్, జూలై 21,(రిపబ్లిక్ న్యూస్):** సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. రాజశేఖర్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావు ఆదేశాల మేరకు మంగళవారం అనంతపురంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్. రాజశేఖర్ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలు, సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, వ్యక్తిగత బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోరాదని సూచించారు.చిల్డ్రన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ మోసాల తీరును వివరించి, వాటి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. ఆర్థిక, లైంగిక నేరాలకు అవకాశం ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.17.5 కోట్లతో ఫ్రెస్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్

## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్,

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన

## డంపింగ్ యార్డ్ లో చెత్త ప్రాసెసింగ్ పనుల పరిశీలన

## పనుల ఆలస్యంపై కాంట్రాక్టర్లపై ఆగ్రహం, నోటీసులు జారీ

## ఇలాగే ఉంటే కాంట్రాక్టులు రద్దు చేసి బ్లాక్ లీస్ట్ లో పెడుతాం



**అనంతపురం సంక్షేమం, జూలై 21,( రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం డంపింగ్ యార్డ్ లో 17.5కోట్ల రూపాయలతో ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్టు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మంగళవారం రోజు వారు అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి డంపింగ్ యార్డును పరిశీలించారు. చెత్త ప్రాసెసింగ్ ఎలా జరుగుతోందన్నది ఆరాతీశారు. ఇప్పటి వరకు ఎంత మేర చెత్త క్లియర్ చేశారు. వేస్ట్ ఎక్కడ వేస్తున్నారు.. ఎప్పటి లోగా మొత్తం పూర్తి చేస్తారన్న వివరాలను కాంట్రాక్టర్లతో పాటు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం ఛైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్టోబర్ 2లోగా మొత్తం చెత్తను క్లియర్ చేయాలని మరోసారి నిర్లక్ష్యం కనిపిస్తే కాంట్రాక్టులను రద్దు చేయడమే కాకుండా బ్లాక్ లీస్టులో పెడుతామని హెచ్చరించారు.

**రోజు 4వేల టన్నుల చెత్తను క్లియర్ చేసేలా పనులు**

ఈసందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న పేరుకపోయిన చెత్తను కూటమి ప్రభుత్వం వచ్చాక క్లియర్ చేస్తోందన్నారు. ఇందులో భాగంగా అనంతపురం డంపింగ్ యార్డులో గత ప్రభుత్వం 3.78లక్షల టన్నుల చెత్త పెట్టిపోతే.. ఇప్పటి వరకు 2.41లక్షల టన్నుల చెత్తను తొలగించామన్నారు. పనుల కొంత వరకు ఆలస్యమైన మాట వాస్తవేమనన్నారు. అయితే ఇక నుంచి ప్రతి వారం టార్గెట్లు ఇచ్చి పని చేయిస్తామన్నారు. మూడు నెలల్లోగా మొత్తం చెత్తను క్లియర్ చేస్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేక యంత్రాలను కూడా తీసుకొచ్చారన్నారు. ప్రతి రోజు 4వేల టన్నుల చెత్తను క్లియర్ చేసేలా పనులు జరుగుతున్నాయన్నారు. మరోవైపు డంపింగ్ యార్డుకు కొత్తగా వస్తున్న చెత్తను క్లియర్ చేసేందుకు ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను రూ.17.5కోట్లతో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థలాన్ని ఆగష్టు 15 నాటికి సిద్ధం చేస్తామన్నారు. ప్రతి రోజు 170మెట్రిక్ టన్నుల చెత్తను క్లియర్ చేసేలా ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు.

**ఆగష్టు-15 నాటికి ప్లాంట్ కు స్థలాన్ని సిద్ధం చేస్తాం**

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు చెత్తపై పన్నులు వేస్తూ లక్షల టన్నుల చెత్తను పెట్టిపోయారన్నారు. గత ప్రభుత్వంలో 85లక్షల టన్నుల చెత్త ఉంటే ఇప్పటికే 70లక్షల చెత్తను క్లియర్



చేశారన్నారు. గత ప్రభుత్వంలో 3.40లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని అప్పటి ఎమ్మెల్యే కోట్ల రూపాయల మేర అవినీతికి పాల్పడ్డారని విమర్శలు చేశారు. వచ్చే అక్టోబర్–2 నాటికి అనంతపురం డింపింగ్ యార్డ్ లోచెత్త లేకుండా చేస్తామన్నారు. ఆగష్టు–15 నాటికి ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ కు స్థలాన్ని సిద్ధం చేస్తామన్నారు. అక్టోబర్–2 నుంచి ఆ ప్లాంట్ పనులు ప్రారంభించేలా పనులు చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# జీవో 396ను రద్దు చేయాలి

## డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్ కొనసాగింపు

## రెండో రోజు నిరసనకు గిరిజన నాయకుల మద్దతు



**అనంతపురం /కళ్యాణదుర్గం, జూలై 21,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘండిమాండ్ చేసింది. ఆ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్యుమెంట్ రైటర్లు చేపట్టిన నిరవధిక పెన్‌డౌన్ ఆందోళన మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 31వ తేదీ వరకు పెన్‌డౌన్ కొనసాగిస్తామని డాక్యుమెంట్ రైటర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1872 నుంచి కొనసాగుతున్న దస్తావేజు లేఖరుల వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా జీవో 396 ఉందని విమర్శించారు. ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఈ విధానం అమల్లోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా వేలాది డాక్యుమెంట్ రైటర్ల కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ వ్యవస్థలో గోప్యత, పారదర్శకత దెబ్బతినే అవకాశం ఉందని, ప్రజలకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు.జీవోను ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని విరమించబోమని, అవసరమైతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జోక్యం చేసుకుని జీవో నెం.396ను రద్దు చేసి దస్తావేజు లేఖరుల జీవనోపాధిని పరిరక్షించాలని కోరారు.డాక్యుమెంట్ రైటర్ల రెండో రోజు పెన్‌డౌన్ నిరసనకు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు తిప్పే స్వామి నాయక్, వినోద్, రాజా నాయక్ మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు

## కౌలు రైతులకు పంటల బీమా పథకం -ఏఓ పవన్ కుమార్...



**బండి ఆత్మకూరు, జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):-** పంటల బీమా పథకాన్ని కౌలు రైతుల సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని ఎర్రగుంట్ల, బండి ఆత్మకూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు సాగు చేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంట బీమా చేసుకోవడం వల్ల రైతులకు ఉపయోగరంగా ఉంటుందన్నారు. సాగు దారులతో పాటు కౌలు దారులు సైతం పంట బీమా చేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు.ఎల్ నినో కారణంగా వర్షాబావ పరిస్థితులను అనుసరించి ఆరుతడి పంటలు సాగు చేయాలని విన్నవించారు. ఈనెల 30 వరకు విత్తనాలను విత్తుకునేందుకు సమయం ఉన్నట్లు రైతులకు వివరించారు. సాగు చేసిన పంటకు కచ్చితంగా పంటల బీమా చేసుకోవడం వల్ల రైతులు నష్టపోకుండా ఉంటుందని వ్యవసాయ అధికారి తెలిపారు. వరి ఎకరాకు రూ.800, మొక్కజొన్న రూ.660, జొన్న రూ.190, మినుము రూ.190, కొర్ర ,సజ్జ ఆముదం రూ.160, ఉల్లికి రూ.450 రూపాయల మేర పంటల బీమా చెల్లించాలన్నారు. పంట రుణాలు తీసుకున్న రైతులు బ్యాంకు అధికారులను సంప్రదించి ప్రీమియం చెల్లింపు వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. ఒకవేళ ప్రీమియం చెల్లింపు చేయకపోతే మీ సేవ కేంద్రంలో గానీ ప్రీమియం చెల్లించి పంట బీమా చేసుకోవాలని రైతులను ఏఓ కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు సిద్దయ్య, వ్యవసాయ విస్తరణ సిబ్బంది సునందన, ఆయేషా పలువురు రైతులు పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖరుల కడుపులు కొట్టొద్దు : సీపీఐ

**--జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్**

**-- లేనిపక్షంలో ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని హెచ్చరిక**



**ఎమ్మిగనూరు, జూలై 21 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
రిజిస్ట్రేషన్ శాఖలో ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ ) పేరుతో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను అమలు చేయడానికి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.396ను తక్షణమే రద్దు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.ఎమ్మిగనూరు పట్టణంలో దస్తావేజు లేఖరులు చేపట్టిన పెన్‌డౌన్ సమ్మె రెండో రోజుకు చేరుకున్న సందర్భంగా, వారి ఆహ్వానం మేరకు సీపీఐ నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీవో నెం.396 అమలుతో దస్తావేజు లేఖరుల ఉపాధి తీవ్రంగా దెబ్బతింటుందని, వేలాది కుటుంబాల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.లేనిపక్షంలో దస్తావేజు లేఖరులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# 70 ఏళ్లు పూర్తి చేసుకున్న కర్నూలు మెడికల్ కాలేజీ

**13 వేల మందికి పైగా వైద్యులను సమాజానికి అందించిన ఘనత - అడిషనల్ డీఎంఈ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 21)**
రాష్ట్రంలోని ప్రతిష్ఠాత్మక వైద్య విద్యా సంస్థలలో ఒకటైన కర్నూలు మెడికల్ కాలేజీ (కేఎంసీ) 70 సంవత్సరాల ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాల కౌన్సిల్ హాల్‌లో అడిషనల్ డీఎంఈ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 1957 జూలై 21న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి టి.టి. కృష్ణమాచారి చేతుల మీదుగా, డాక్టర్ సి. వెంకట రామయ్య తొలి ప్రిన్సిపాల్‌గా కర్నూలు మెడికల్ కాలేజీ ప్రారంభమైందని తెలిపారు. 50 ఎంబీబీఎస్ సీట్లతో ప్రారంభమైన ఈ కళాశాల నేడు 250 సీట్లకు విస్తరించి వైద్య విద్యలో కీలక స్థానాన్ని సంపాదించిందన్నారు.
గత 70 ఏళ్లలో ఈ కళాశాల నుంచి దాదాపు 13 వేల మందికి పైగా వైద్యులు పట్టభద్రులై దేశ విదేశాల్లో సేవలందిస్తున్నారని, కర్నూలు మెడికల్ కాలేజీ వైద్యులు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. భావి వైద్యులు కూడా కళాశాల ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.
కళాశాల అభివృద్ధికి గతంలో పనిచేసిన ప్రిన్సిపాళ్లు, అధ్యాపకుల సేవలు ఎంతో కీలకమని, వారి నిబద్ధత, కృషి ఫలితంగానే నేడు ఈ స్థాయికి చేరుకుందని ఆమె అన్నారు. వారి అడుగుజాడల్లోనే తాము కూడా కళాశాల పురోగతికి కృషి చేస్తున్నామని తెలిపారు.
ఈ కళాశాల పూర్వ విద్యార్థులలో ప్రపంచ ప్రఖ్యాత వైద్య నిపుణుడు డాక్టర్ నూరి దత్తాత్రేయ, రాజకీయ రంగంలో డాక్టర్ బాబూరావు, డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ శైలజానాథ్, కళారంగంలో డాక్టర్ శ్రీపాద పినాకపాణి వంటి ప్రముఖులు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించి కళాశాలకు పేరు తీసుకువచ్చారని కొనియాడారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ హరిచరణ్, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ సింధియా శుభప్రద, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాల్లో వెంటనే చేరండి

**: లబ్ధిదారులకు కమిషనర్ పిలుపు**

**జగన్నాథగట్టులో కొత్తగా 554 ఇళ్లు అందుబాటులోకి..**

**మౌలిక వసతుల కల్పనకు చర్యలు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 21)**
రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నిర్మించి సిద్ధం చేసిన టిడ్కో గృహాలను పొందిన లబ్ధిదారులు వెంటనే వాటిలో చేరి నివాసం ప్రారంభించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. జగన్నాథగట్టుపై ఉన్న టిడ్కో గృహ సముదాయాలను అధికారులతో కలిసి పరిశీలించిన ఆయన, లబ్ధిదారులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పేద ప్రజలకు శాశ్వత గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం టిడ్కో గృహాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఇళ్లను ఖాళీగా ఉంచకుండా లబ్ధిదారులు వెంటనే స్వాధీనం చేసుకుని నివాసం ప్రారంభించాలని సూచించారు.టిడ్కో గృహ సముదాయాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, పోలీస్ ఔట్‌పోస్ట్, బస్సు సౌకర్యం తదితర మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.430 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ గృహాల్లో సి-159, సి-160, సి-161, సి-163, సి-164, సి-165, సి-166, సి-171, సి-172, సి-173, సి-174, సి-175, సి-242, సి-245, సి-246, సి-247 బ్లాకుల్లో కొత్తగా మరో 554 గృహాలు అందుబాటులోకి వచ్చినట్లు వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులు నగరపాలక సంస్థ కార్యాలయంలో సంప్రదించి కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ రమణమూర్తి, టిడ్కో ఏఈ రక్షిత్, టిడ్కో స్పెషలిస్ట్ డాక్టర్ పెంచలయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహిళలపై దాడులు అరికట్టాలి

**: వైఎస్సార్సీపీ మహిళా నేతల డిమాండ్**

**కర్నూలులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన**

**కార్యక్రమం దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 21)**
రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న దాడులు, అఘాయిత్యాలకు నిరసనగా వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించిన అనంతరం వైఎస్సార్సీపీ మహిళా నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎస్వీ విజయ మనోహరి విమర్శించారు. మహిళలపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.రాష్ట్రంలో వరుసగా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నప్పటికీ మహిళా కమిషన్ స్పందన ఆశించిన స్థాయిలో లేదని, ఇది బాధాకరమైన విషయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ, మహిళల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. పెద్ద సంఖ్యలో వైఎస్సార్సీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఏపీ గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌కు ఘన వీడ్కోలు

**--గుంటూరు హెడ్ ఆఫీస్‌కు ప్రమోషన్‌తో బదిలీ అయిన వై. వెంకటేశ్వర్ రెడ్డి సత్కారం**



**ఎమ్మిగనూరు, జూలై 21 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వై. వెంకటేశ్వర్ రెడ్డి ప్రమోషన్‌పై గుంటూరు హెడ్ ఆఫీస్‌కు బదిలీ కావడంతో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, రైతులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా నూతన బ్రాంచ్ మేనేజర్ ధర్మారావు మాట్లాడుతూ, వెంకటేశ్వర్ రెడ్డి తన పదవీకాలంలో ఖాతాదారులకు సత్వర బ్యాంకింగ్ సేవలు అందించడమే కాకుండా రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులకు రుణాల మంజూరులో విశేష కృషి చేశారని కొనియాడారు.అనంతరం వై. వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, తన స్వస్థలం మార్కాపురం జిల్లా అని, కడప బ్రాంచ్ నుంచి ఎమ్మిగనూరు బ్రాంచ్‌కు బదిలీపై వచ్చానని తెలిపారు. తొలిసారిగా ఎమ్మిగనూరుకు వచ్చినప్పుడు కొంత సందేహం ఉన్నప్పటికీ, ఇక్కడి ప్రజల ఆదరణ, సహకారం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. రెండేళ్ల పాటు ఈ శాఖలో పనిచేసే అవకాశం లభించడం సంతోషంగా ఉందని, తనకు సహకరించిన సిబ్బంది, రైతులు, ఖాతాదారులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడ పనిచేసినా ఇదే సేవా భావంతో ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందిస్తానని చెప్పారు.కార్యక్రమం ముగింపులో బ్యాంకు సిబ్బంది వై. వెంకటేశ్వర్ రెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేసి నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శివ సర్కిల్ మేనేజర్ శ్రీనివాసులు, ఫీల్డ్ ఆఫీసర్ బాబు, వినయ్, అరుణ్, సుబ్బయ్యమ్మ, అనూష, అయేషా బి.బి., మినీ బ్యాంక్ బీసీలు ఉరుకుంద, వీరేష్, వీవో ఏ. ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# స్కార్పియో ఢీకొని యువ రైతు మృతి



**చిప్పగిరి జూలై 21 (రిపబ్లిక్ న్యూస్ )**
మండల పరిధిలోని కుందనగుర్తి గ్రామానికి చెందిన యువ రైతు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కుందనగుర్తి గ్రామానికి చెందిన ఓ రైతు తన ఇద్దరు కుమారులతో కలిసి గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. గ్రామంలో వారికి ఇల్లు, తొమ్మిది ఎకరాల వ్యవసాయ భూమి ఉండటంతో అప్పుడప్పుడు గ్రామానికి వచ్చి వెళ్తుంటారు.ఈ క్రమంలో పంట బీమా చేయించేందుకు రైతు తన చిన్న కుమారుడు బలరాం రెడ్డితో కలిసి మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి కుందనగుర్తికి వచ్చారు.ఉదయం సుమారు 11 గంటల సమయంలో పంట బీమా చెల్లించేందుకు బంధువుకు చెందిన ఎుూ ఘుసవశీఅ ద్విచక్ర వాహనం (ూూ 39 ₣ 7517)పై బలరాం రెడ్డి చిప్పగిరి కి వెళ్లి పంట బీమా చెల్లించిన అనంతరం తిరిగి కుందనగుర్తి గ్రామానికి వెళ్తుండగా.. మధ్యాహ్నం సుమారు 2:10 గంటల సమయంలో చిప్పగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఆలూరు వైపు నుంచి వస్తున్న స్కార్పియో వాహనం అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ బలరాం రెడ్డి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో బలరాం రెడ్డి రోడ్డుపై పడిపోవడంతో తల వెనుక భాగంలో తీవ్ర రక్తగాయం, కుడి మోచేతికి రక్తగాయం, కడుపుపై గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.ప్రమాదానికి కారణమైన స్కార్పియో వాహనం నంబర్ ూూ 27 ూవీ 4575గా, వాహనాన్ని నడిపిన వ్యక్తి అనంతపురం జిల్లా గుత్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉరుకుంద కార్తీక్, రామాంజనేయులు కుమారుడిగా తెలిసినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడిపి బలరాం రెడ్డి మృతికి కారణమైన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులను కోరారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

**ప్రమాద ఘటనపై వైకుంఠం శివప్రసాద్ దిగ్భ్రాంతి**
చిప్పగిరిలోని భం భం స్వామి దర్గా వద్ద నిర్వహించిన కందూరి మహోత్సవానికి హాజరైన టీడీపీ రాష్ట్ర నాయకుడు వైకుంఠం శివప్రసాద్, కర్నూలు జిల్లా మాజీ జెడ్పీటీసీల సంఘం అధ్యక్షులు ఏరూరు మీనాక్షి నాయుడు ప్రమాద ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన విషయం తెలుసుకుని సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకుని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## త్రాగునీటి ఎద్దడిని తీర్చిన ఎమ్మెల్యే

**--8వ వార్డులో వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా**



**ఎమ్మిగనూరు, జూలై 21 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
ఎమ్మిగనూరు పట్టణంలోని 8వ వార్డులో గత రెండు రోజులుగా నెలకొన్న త్రాగునీటి సమస్యపై స్థానికులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పట్టణ ప్రధాన కార్యదర్శి కదిరికోట అనిల్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ల ద్వారా వార్డు ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేశారు. దీంతో రెండు రోజులుగా నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు ఊరట పొందారు.ఈ సందర్భంగా స్థానికులు తక్షణమే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డు ఉపాధ్యక్షుడు శాంతిరాజు, 8వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షుడు శాంతన్న, టీడీపీ యువ నాయకుడు మద్రి ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**మైనర్లు వాహనాలు నడిపితే రూ.25 వేల జరిమానా, జైలు శిక్ష తప్పదని హెచ్చరిక**

**జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, ట్రాఫిక్ సీఐ సూచనలు**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 21)**
రహదారి భద్రతా నియమాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు కర్నూలు నగర ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు. ఓవర్‌లోడుతో వాహనాలు నడపడం ప్రమాదకరమని, ప్రతి ఏడాది రహదారి ప్రమాదాల కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు.
ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ మాట్లాడుతూ మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని హెచ్చరించారు. మైనర్లు కారు లేదా ద్విచక్ర వాహనం నడుపుతూ పట్టుబడితే వాహన యజమానులు లేదా తల్లిదండ్రులకు రూ.25 వేల జరిమానాతో పాటు మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని వివరించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10 వేల జరిమానాతో పాటు ఆరు నెలల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు.
ట్రాఫిక్ నియంత్రణ నమూనా (మోడల్) ద్వారా విద్యార్థులకు రహదారి వ్యవస్థ, ట్రాఫిక్ సిగ్నళ్లు, జంక్షన్లు, జీబ్రా క్రాసింగ్‌ల ప్రాముఖ్యతను సవివరంగా వివరించారు. అనంతరం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నిర్వహించిన రహదారి భద్రత అంశంపై వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు కర్నూలు లయన్స్ క్లబ్ ఆఫ్ మెల్విన్ జోన్స్ సంస్థ ప్రతినిధి డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ సహకారంతో సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే రహదారి భద్రతపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ, లీగల్ ఎయిడ్ సభ్యుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్, హరికృష్ణ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యార్థి కర్ణం భాస్కర్ కు వైవియూ డాక్టరేట్ ప్రధానం



**రైల్వే కోడూరు జూలై 21 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండల పరిధిలోని చిన్న ఓరంపాడు గ్రామానికి చెందిన పరిశోధక విద్యార్థి కర్ణం భాస్కర్ కు కడపలోని యోగి వేమన యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. యోగివేమన విశ్వ విద్యాలయంలో ఎంబీఏ విభాగంలో పరిశోధక విద్యార్థి అయిన కర్ణం భాస్కర్ పరిశోధక మార్గదర్శి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో వైద్య విద్యలో సమగ్ర నాణ్యత నిర్వహణ – ఆంధ్రప్రదేశ్లోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విద్యాలయానికి అనుబంధంగా ఉన్న వైద్య కళాశాలపై పరిశోధన చేశారు. ఈ పరిశోధనలో వైద్య కళాశాలలో నాయకత్వం, సేవల నాణ్యత, నిరంతర మెరుగుదల, విద్యార్థులు, అధ్యాపకుల భాగస్వామ్యంలో సంతృప్తి, సంస్థాగత పనితీరు వంటి అంశాలపై పరిశోధన చేసి పత్రాలను సమర్పించారు. అదేవిధంగా వైద్య విద్య నాణ్యతను మరింత మెరుగుపరిచే అంశాలపై సూచనలు చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన పరిశోధనా పత్రాలను జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయని తెలిపారు. ఈ పరిశోధన వైద్య విద్య లో నాణ్యత ప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడతాయని కంట్రోల్ రూమ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కృష్ణారావు, విద్యావేత్తలు అభిప్రాయపడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన కర్ణం భాస్కర్ ను అధ్యాపకులు, సహచరులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, బుర్రు సుబ్బన్న, డాక్టర్ దాసరి సుబ్రహ్మణ్యం, లెక్చరర్స్ రమేష్ బాబు, బొమ్ము చెంగయ్య తదితరులు అభినందనలు తెలియజేశారు.

# శ్రీ కృష్ణ ద్రౌపదమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన తల్లెం





**రైల్వే కోడూరు జూలై 21 రిపబ్లిక్ న్యూస్.**
తిరుపతి జిల్లా రామచంద్రాపురంలో వెలసియున్న శ్రీ కృష్ణ ద్రౌపదమ్మ దేవాలయాన్ని మంగళవారం నాడు ఉత్సవాల సందర్భంగా వైసీపీ రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు , గుంతకల్లు డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి శ్రీ వారాహి మాత మాల ధారణలో ఆలయం ను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం పూజారులు వేదమంత్రాలు చదివి ఆశీర్వదించి పూజా ప్రసాదంఇవ్వడం జరిగిందని భరత్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు ఆయనతోపాటు వైసిపి నాయకులు గునిశెట్టి రమేష్ అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# జె బి శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన సాయి వికాస్ రెడ్డి.



**రైల్వే కోడూరు జూలై 21 రిపబ్లిక్ న్యూస్.**
తిరుపతి జిల్లా తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా జేబీ శ్రీనివాసులు నియమకాన్ని హర్షిస్తూ రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కూడా చైర్మ న్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు రైల్వే కోడూరు నియోజకవర్గ యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి జేబీ శ్రీనివాసులు స్వగృహంలో మంగళవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు, అనంతరం ఇరువురు నాయకులు తిరుపతి రైల్వే కోడూరు లో జరుగుతున్నటువంటి సర్( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమం గురించి చర్చించుకున్నట్లు సైనిక శెట్టి తెలియజేశారు అలాగే పార్టీ అభివృద్ధి బలోపేతం గురించి మాట్లాడుకున్నట్లు ఆయన తెలియజేశారు, జేబీ శ్రీనివాసులు నాయకత్వంలో తిరుపతి నియోజకవర్గం అభివృద్ధి పథంలో సాగాలని మనస్పూర్తిగా కోరుకున్నట్లు తెలియజేశారు.

# గుమస్తాను పిలిచినందుకే దాడి..

**హత్యాయత్నం చేశారంటూ బాధితుడి ఆరోపణ -మద్యం సీసాతో దాడి చేశారని వాపోయిన లక్ష్మీనారాయణ**

**నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరిన బాధితుడు**










**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 21)**
కర్నూలు నగరంలోని లక్ష్మీనగర్‌కు చెందిన రజక శీను, అతని కుమారుడు కిట్టు తనపై హత్యాయత్నానికి పాల్పడ్డారని బాధితుడు లక్ష్మీనారాయణ ఆరోపించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మీడియాతో మాట్లాడిన ఆయన ఘటన వివరాలను వెల్లడించారు.
తన షాపులో పనిచేస్తున్న గుమస్తాను చికెన్ తీసుకురావడానికి శీను ఇంటికి పంపించానని, అయితే చాలా సమయం గడిచినా అతను తిరిగి రాకపోవడంతో వారి ఇంటికి వెళ్లి గుమస్తాను పిలిచానని తెలిపారు. ఈ క్రమంలో శీను, కిట్టు తనతో వాగ్వాదానికి దిగడమే కాకుండా అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపించారు.
అనంతరం మద్యం సీసాతో తనపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని లక్ష్మీనారాయణ వాపోయారు. దాడిలో గాయపడిన తాను చికిత్స కోసం ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు.
ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

# రేఖ నర్సింగ్ హోమ్ ఎదుట ప్రజా సంఘాల ధర్నా

**-- బాలింత మృతిపై న్యాయం చేయాలని డిమాండ్**




**ఎమ్మిగనూరు, జూలై 21 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):**
ఎమ్మిగనూరు పట్టణంలోని రేఖ నర్సింగ్ హోమ్‌లో చికిత్స అనంతరం బాలింత మృతి చెందిన ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజా సంఘాల నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు ఆసుపత్రి ఎదుట భారీ నిరసన చేపట్టారు. "వీ వాంట్ జస్టిస్ " అంటూ నినాదాలతో ఆసుపత్రి పరిసరాలు మారుమోగాయి. నిరసనకారులు ఆసుపత్రి గేటు ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిరసన సందర్భంగా ఒక మహిళ అస్వస్థతకు గురికావడంతో అక్కడున్న మహిళలు ఆమెకు సేదతీర్చారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, బాలింతకు సరైన వైద్యసేవలు అందించలేదని, వైద్య నిర్లక్ష్యమే మృతికి కారణమని ఆరోపించారు. ఘటన అనంతరం ఆసుపత్రి యాజమాన్యం రికార్డుల్లో అవకతవకలకు పాల్పడిందని కూడా ఆరోపించారు.



నిరసనకారులు ప్రభుత్వం, అధికారుల ముందుకు ఈ క్రింది డిమాండ్లను ఉంచారు:
- బాధ్యులైన డాక్టర్, నర్సింగ్ హోమ్ యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- నర్సింగ్ హోమ్ లైసెన్స్‌ను రద్దు చేయాలని పరిశీలించాలి.
- బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందించాలి.

ఈ డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. పోలీసులు నిరసనకారులతో చర్చించి వారి వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో ఎమ్మిగనూరు పట్టణంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసనల కారణంగా ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు కూడా అంతరాయం ఏర్పడింది.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం

**ఎమ్మెల్యే పరిటాల సునీత**
**నామాలో సి.సి రోడ్లు ప్రారంభోత్సవం**
**గ్రామంలో ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం**
**రూ.100 కోట్ల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో రోడ్లు వేశాం**
**ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు అందజేస్తున్నాం : సునీత**





ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి వచ్చే స్థానిక సంస్థల్లో ప్రజలు ఓట్లు వేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి పంచాయితీ నామాల గ్రామంలో రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు భారీ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ప్రదర్శనగా వెళ్లి నూతన రోడ్లను ప్రారంభించారు. మార్గమధ్యలో గ్రామస్థులు పూలవర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యే సునీతకు కొన్ని విజ్ఞప్తులు చేశారు. అంగన్వాడీ పాఠశాలకు ఒక నూతన భవనం, గొల్లవాండ్లపల్లి గ్రామంలో రోడ్డు, ప్యాదిండిలో సచివాలయం కావాలని కోరారు. వీటిపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.

**బ్రిడ్జిలు, సచివాలయాలు త్వరలోనే వాటిని కూడా నిర్మిస్తాం**
ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో సుమారు 100కోట్ల ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీ నిధులు, జిల్లా పరిషత్ నిధులతో సిసి, బిటి రోడ్లు వేశామన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో సుమారు 25 కోట్లతో రోడ్లు వేసినట్టు తెలిపారు. ప్యాదిండి పంచాయితీలో 1.50 కోట్లతో రోడ్లు వేశామన్నారు. నామాల గ్రామంలో 75 లక్షలతో సిసి రోడ్లు వేయడంతో పాటు గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు, బ్రిడ్జిలు, సచివాలయాలు ఇతర వాటిని అడిగారని,త్వరలోనే వాటిని కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రాధాన్యత వారీగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసం కారణంగా అన్ని పనులు ఒకేసారి చేయలేకపోతున్నామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో అనుభవంతో వాటన్నింటిని చక్కదిద్దుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు.

**ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరు గుర్తించాలి**
మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు బుధవారం రోజు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు పిల్లలకు తల్లికి వందనం అందేది కాదన్నారు. తక్కువ వేతనాలు ఉన్నవారికి ఇలాంటి పథకం అందకపోతే నష్టపోతారన్న ఉద్దేశంతో తాను కూడా అసెంబ్లీలో దీని గురించి మాట్లాడానన్నారు. ఈ ఏడాది నుంచి అంగన్వాడీ సిబ్బందికి కూడా తల్లికి వందనం అందుతుందన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి ఒక మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని సూచించారు. రెండేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, గత ఐదేళ్లలో జరిగిన వాటిని ప్రజలే గమనించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# ఎంపీఆర్ ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలి

**రూ.5.20 కోట్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి**



**శింగనమల / గార్లదిన్నె, జూలై21,( రిపబ్లిక్ న్యూస్):**
శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలంలో ఉన్న మిడ్ పెన్నార్ రిజర్వాయర్ (ఎంపీఆర్) వద్ద రూ.5.20 కోట్ల వ్యయంతో చేపట్టిన ఆధునీకరణ పనులను ఎమ్మెల్యే బండారు శ్రావణి మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఎంపీఎస్సీ స్లూయిస్‌కు కొత్తగా తయారు చేసిన మూడు గేట్లను పరిశీలించారు. గేట్ల తయారీ నాణ్యతతో పాటు రోలర్ అసెంబ్లీలు, గైడ్ షూ అమరికలు, ఇతర యాంత్రిక భాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మూడు స్లూయిస్ గేట్లకు సంబంధించిన గైడ్ ట్రాక్‌లు, రోలర్ ట్రాక్‌లు తదితర ఎంబెడెడ్ మెకానికల్ పార్ట్స్ ఏర్పాటు పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్, స్పిల్‌వే, స్లూయిస్ ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే ఆధునీకరణ పనుల పురోగతిని సమీక్షించారు. డ్యాం భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులో పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. అన్ని పనులు ఉన్నత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.



# ప్రేమించిన యువకుడు పెళ్లికి నిరాకరణ

## పోలీస్‌స్టేషన్‌లో యువతి ఆత్మహత్యాయత్నం



**అనంతపురం క్రైమ్, జూలై 21,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రేమించి మోసం చేశాడని, ఆ యువకుడు పెళ్లికి నిరాకరించడంతో ఓ యువతి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు వెంటనే స్పందించి ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు.ం

**కుళ్లాయిస్వామి పెళ్లికి నిరాకరించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి**

అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి గ్రామం సీపీఐ కాలనీకి చెందిన జోష్న అనే యువతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి తనను ప్రేమించి పెళ్లి చేస్తానని నమ్మించి మోసం చేశాడంటూ ఇటీవల జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు అనంతపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.విచారణ సందర్భంగా కుళ్లాయిస్వామి పెళ్లికి నిరాకరించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఫినాయిల్ తాగింది. గమనించిన పోలీసులు వెంటనే ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.



**చట్టపరంగా ఎవరినీ బలవంతంగా వివాహం చేయించలేం**

ఈ ఘటనపై రూరల్ సీఐ శ్రీకాంత్ మాట్లాడుతూ యువతి కేసు ఉపసంహరించుకుని తనకు పెళ్లి చేయాలని కోరిందని, అయితే చట్టపరంగా ఎవరినీ బలవంతంగా వివాహం చేయించలేమని చెప్పారు. ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసులో చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుని నిందితుడిని రిమాండ్‌కు పంపనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ఉరుముతున్న యుద్ధమేఘాలు !

**జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):**
పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మళ్లీ కమ్ముకోవడంతో ప్రపంచదేశాలు దిక్కుతోచని స్థితికి చేరాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కూడా మళ్లీ తీవ్రస్థాయికి చేరింది. నియంతల కారణంగా ప్రపంచానికి శాంతి లేకుండా పోతోంది. వాళ్లు,వాళ్లు కొట్టుకు చస్తున్నా ఫర్వాలేదు..ఇందులో మిగతా దేశాలు తల్లడిల్లి పోతున్నాయి. ముఖ్యంగా అమెరికా మళ్లీ ఇరాన్‌పై భీకరదాడులకు దిగుతోంది. ట్రంప్‌ను అంతమొందిస్తాం అంటూ ఇరాన్‌లో పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. అలాగే ప్రపంచంలోని అమెరికన్లు జాగ్రత్తగా ఉండాలంటూ అమెరికా ప్రజలకు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చనుందన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో చమురు సమస్యలు మళ్లీ మొదటికి అన్నట్లుగా పరస్థితులు కనిపిస్తున్నాయి. ఇరాన్‌ను సర్వనాశనం చేసే వరకు వదలనని ట్రంప్ భీష్మించుకున్నారు. ఇప్పుడు ఇజ్రాయిల్ వెనక్కి తగ్గగా అమెరికానే యుద్ధాన్ని ఎగదోస్తోంది. మరోవైపు అమెరికా భూతల దాడికి దిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసినా గట్టిగా బదులిస్తామని స్పష్టం చేసింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ మాట్లాడుతూ అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందం స్పష్టంగా ఉంది. అందులో ఎలాంటి సందిగ్ధత లేదు. ఒప్పందం చిన్నదే అయినా మొత్తం 14 క్లాజ్‌లు ఉన్నాయి. హర్మూజ్ జలసంధి భవిష్యత్ నిర్వహణ బాధ్యత ఇరాన్‌కే చెందుతుంది. ఈ అంశాన్ని ఒమన్‌తో పాటు ప్రాంతీయ దేశాలతో చర్చిస్తూ ముందుకు తీసుకెళ్తాం. ఒప్పందంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నందున, వాటిని ఉల్లంఘించడానికి అమెరికాకు ఎలాంటి అవకాశం లేదని తెలిపారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై సైనిక చర్యలు విస్తరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అంతర్జాతీయ




మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే సైనిక సామర్థ్యం అమెరికాకు ఉన్నప్పటికీ.. దాన్ని ఎక్కువ రోజులు అధీనంలో ఉంచుకోవడం అంత సులభం కాదని భద్రతా నిపుణులు చెబుతున్నారు. ఒక వేళ ఆక్రమణకు దిగితే ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల దాడులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. బుషెహర్ ప్రావిన్స్ తీరానికి 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖర్గ్ ద్వీపం ఇరాన్ చమురు ఎగుమతులకు ప్రధాన కేంద్రం. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం దాదాపు ఐదు నెలలు కావస్తోంది. అయినా అగ్గి చల్లారడం లేదు. ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ట్రంప్ మళ్లీమళ్లీ దాడులకు తెగిస్తున్నారు. తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండ బోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ గతంలోనే స్పష్టం చేశారు.శాంతి ఒప్పందానికి చిల్లు పెట్టారని, ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి చర్చలు జరగడం లేదు. ఇకపై మంచివాడిగా ఉండను అని గతంలో ట్రంప్ చేసిన హెచ్చరికలు తాజా పరిస్థితికి అద్దం పడుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచదేశాలు కూడా పెద్దగా స్పందించడం లేదు. ఏ దేశం కూడా ఈ సుదీర్ఘ యుద్ధానికి అడ్డుపడడం లేదు. ఇరాన్ చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. అయితే ఇరాన్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాడోపేడో తేల్చుకునేదాకా వదిలేది లేదని హెచ్చరికలు చేస్తోంది. అలాగే అమెరికా స్థావరాలపై భీకర దాడులు చేస్తోంది. ఈక్రమంలో ఈ యుద్ధం ఇప్పట్లో ముస్తుందని అనుకోవడానికి లేదు. ప్రపంచదేశాలు ఏకమైతే తప్ప యుద్ధ పరిస్థితులను అదుపు చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది.

# అసోంను ముంచెత్తిన వరదలు

**భారీ వర్షాలకు జనజీవనం అతలాకుతలం -పదిమంది మృతి..లక్షలాది మంది నిరాశ్రయులు**

**గౌహతిజూలై 21, (రిపబ్లిక్ న్యూస్):** అస్సాంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. భారీ వానల కారణంగా ఇప్పటివరకు 10 మంది మృతిచెందగా, లక్షల మంది నిరాశ్రయులయ్యారు. వర్షాలకు అస్సాం రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో 794 గ్రామాలు ప్రభావితమయ్యాయి. శివసాగర్, చరైడియో, జోర్హాట్, దిబ్రూఘర్, సోనిత్‌పూర్, బిస్వనాథ్, గోలాఘాట్, ధేమాజీ, తిన్‌సుకియా, నాగావ్, కర్బీ అంగ్లాంగ్, కాచర్, ఉదల్‌గురి, చిరాంగ్, కమ్‌రూప్, కమ్‌రూప్ (మెట్రో) జిల్లాలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఆయా జిల్లాల్లో మొత్తం 3.62 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. అధికారులు 101 సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. మరోవైపు భారీ వర్షాలతో నదులకు వరదనీరు పోటెత్తుతోంది. నేమతిఘాట్ వద్ద బ్రహ్మపుత్ర, చెనిమారి (ఖోవాంగ్) వద్ద బుర్హిదిహింగ్, నాంగ్లామురాఘాట్ వద్ద దిసాంగ్, నుమాలిగఢ్ వద్ద ధన్‌సిరి (దక్షిణ), శివసాగర్ వద్ద దిఖౌ నదులు



ప్రమాద స్థాయికి మించి ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలకు వరదనీరు జనావాసాల్లోకి వచ్చింది. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే అనేక రోడ్లు దెబ్బతిన్నాయి. వర్షాలకు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. దాదాపు 19,100 హెక్టార్లలో పంటలు నీట మునిగాయి. మరోవైపు, అస్సాంలోని కొన్ని ప్రాంతాల్లో మరింత వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు చెరువులు, నదుల నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అలాగే ప్రమాదకర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారుల సూచనలను పాటిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచిస్తున్నారు.

## పంట బీమా ప్రీమియం చెల్లింపునకు గడువు తేదీలు ఇవే

**చౌడేపల్లి ప్రతినిధి జూలై 21 రిపబ్లిక్ న్యూస్**
ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట నష్టాల నుంచి రక్షణ పొందేందుకు రైతులు వెంటనే పంట బీమా ప్రీమియం చెల్లించాలని పుంగనూరు వ్యవసాయ సంచాలకుడు శివకుమార్ కోరారు. స్థానిక ఆర్ఎస్కే కేంద్రంలో రైతులతో ఆయన సమావేశం నిర్వహించారు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం' ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వివిధ పంటలకు ప్రీమియం చెల్లించేందుకు ఆఖరి తేదీలను, ఎకరా వారీగా ప్రీమియం వివరాలను విడుదల చేశారు.




రైతులు తమ సమీప రైతు సేవా కేంద్రాలు కామన్ సర్వీస్ సెంటర్లు బ్యాంకులను సంప్రదించి గడువు ముగిసేలోగా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పంటల వారీగా ప్రీమియం వివరాలను ఆయన తెలియజేశారు

వేరుశనగ పంటకు ఎకరాకు బీమా రూ 28,000 రైతు చెల్లించాల్సిన ప్రీమియం ఎకరాకు రూ 560 రూపాయలు టమోటా పంటకు ఎకరాకు బీమా రూ 30 వేల రూపాయలు రైతు చెల్లించాల్సిన ప్రీమియం ఎకరాకు రూ 1500 రూపాయలు; కంది పంటకు ఎకరాకు బీమా రూ 20వేల రూపాయలు రైతు చెల్లించాల్సిన ప్రీమియం ఎకరాకు రూ 400 రూపాయలు; రాగి పంటకు ఎకరా ఎకరాకు బీమా రూ 17వేల రూపాయలు రైతు చెల్లించాల్సిన ప్రీమియం ఎకరాకు రూ 170 రూపాయలు; వరి పంటకు ఎకరాకు బీమా రూ 42000 రైతు చెల్లించాల్సిన ప్రీమియం ఎకరాకు రూ 840లు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ ,రైతులు పాల్గొన్నారు.

## పాక్‌తో సింధూనదీ జలాల ఒప్పందం

**ఇప్పుడున్నట్లుగా కొనసగాడం కుదరదు -కృతనిశ్చయంతో ఉన్న కేంద్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ,జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):**
సింధూ జలాల ఒప్పందం ప్రస్తుత రూపంలోనే మళ్లీ అమల్లోకి వచ్చే అవకాశమే లేదని తెలుస్తోంది. ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించాల్సి వస్తే.. మార్పులు తప్పనిసరి అని భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రదర్శిస్తోంది. అది కూడా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడితేనే సాధ్యమవుతుందని చెబుతోంది. ఈ మేరకు



ప్రభుత్వవర్గాలను ఉటంకిస్తూ ఓ జాతీయ మీడియా కథనం పేర్కొంది. గతేడాది పహల్గాం దాడి తర్వాత భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టి బుద్ధి చెప్పింది. ఇరు దేశాల మధ్య ఆరు దశాబ్దాలకుపైగా ఉన్న సింధూజలాల ఒప్పందాన్ని నిలిపివేసింది . అయితే.. ప్రస్తుతానికి ఆ ఒప్పందం నుంచి వైదొలగాలని ప్రభుత్వం ఆలోచించడం లేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. ఏ అంతర్జాతీయ ఒప్పందమైనా దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు తేలితే.. ఒక సార్వభౌమ దేశంగా దానిని రద్దు చేసే హక్కు భారత్‌కు ఉందని పేర్కొన్నాయి. సింధూ జలాల విషయంలో భారత నిర్ణయం పాకిస్థాన్ (ఖజీతిబబిజీని) చర్యలపైనే ఆధారపడి ఉంటుందన్నాయి. ఆ ఒప్పందం నిలిపివేసినప్పటి నుంచి ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్.. సింధూ జలాల్లో తమ వాటా తీసుకుంటే తీవ్రపరిణామాలు తప్పవని ప్రేలాపనలు చేస్తోంది. ఒప్పందం నిలిపివేత వల్ల ఆ దేశంలో నీటికొరత ఏర్పడుతోందని చేస్తోన్న ప్రకటనలను భారత్ ఖండిస్తోంది. నీటిని నిల్వ చేసే సామర్థ్యాలు లేకనే భారతదేశాన్ని నిందిస్తూ.. పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. భారత్ పదేపదే ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ.. ఉగ్రవాదాన్ని అరికట్టడానికి దాయాది అర్థవంతమైన చర్యలు తీసుకున్న దాఖలాలు ఏవీ లేవన్నాయి. అదీగాక ఐక్యరాజ్యసమితి నిషేధిత జాబితాలో ఉన్న వ్యక్తులు పాక్‌లో బహిరంగ కార్యక్రమాల్లో కనిపిస్తున్నారని ఎండగట్టాయి. పశ్చిమ నదులైన జీలం, చినాబ్‌లపై జమ్మూకశ్మీర్‌లో నిర్మితమవుతున్న జల విద్యుత్ కేంద్రాలపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఆ ప్రాజెక్టులను ఆలస్యం చేసేందుకు ఒప్పందంలోని వివాదాల పరిష్కారాలకు సంబంధించిన నిబంధనలను పాక్ దుర్వినియోగం చేస్తోందని ప్రభుత్వ వర్గాలు ఆరోపించాయి. సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్ , పాకిస్థాన్‌ల మధ్య 1960లో ఒప్పందం కుదిరింది.

## తమ్మినేని భూ ఆక్రమణపై చర్యలు తప్పవు

**వైసిపి ఐదేళ్ల భూభాగోతాలపై పూర్తిస్థాయి విచారణ**

**రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**



**అమరావతి,జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):** వైసీపీ నేత, ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారం భూ అక్రమాలతో తప్పకుండా చర్యలు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు భూమి పట్ల చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో జరిగిన అన్ని అక్రమాలపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మంగళవారం అమరావతిలో మంత్రి మీడియాతో మాట్లాడారు. గొడ్డలి పార్టీకి రాజకీయ స్వలాభం కోసమే అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి అనగాని ధ్వజమెత్తారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సామాన్యుల ఇబ్బందులు తొలగించేవే ఆర్ఎస్కేలు అని వెల్లడించారు. ఇవి ప్రజలకు మేలు చేసేవే తప్ప ఏ ఒక్కరికీ నష్టం చేయవని స్పష్టం చేశారు. డాక్యుమెంట్ రైటర్లను పిలిపించి మాట్లాడితే వారు కూడా దీని పట్ల సానుకూలంగా స్పందించారని అన్నారు. కొందరు కొన్ని రాజకీయ పార్టీల స్వార్థం కోసం వేసే ట్రాప్‌లో పడొద్దని కోరారు. రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా ఆర్ఎస్కేలు ఓ నూతన సాంకేతిక విధానమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సామాన్యుల ఇబ్బందులు తొలగించేవే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల(ఆర్ఎస్కే)ని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఇవి ప్రజలకు మేలు చేసేవే తప్ప ఏ ఒక్కరికీ నష్టం చేయవని స్పష్టంచేశారు. కొన్ని రాజకీయ పార్టీల స్వార్థం కోసం వేసే ట్రాప్‌లో పడొద్దని కోరారు. రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా ఆర్ఎస్కేలు.. ఒక నూతన సాంకేతిక విధానమని తెలిపారు. గొడ్డలి పార్టీ రాజకీయ స్వలాభం కోసమే అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి ఆరోపించారు. తమ్మినేని భూ అక్రమాలతో పాటు గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు భూమిపై చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వారిపైనా చర్యలు ఉంటాయన్నారు. గత 5 ఏళ్లలో జరిగిన అన్ని అక్రమాలపై చర్యలు ఉంటాయని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

# సమాజం పట్ల బాధ్యత ఈతబాయి విశిష్టత

## -చెరుకు మహేశ్వర్ శర్మ ,డాక్టర్ ముత్యంపేట గంగాధర్ రచన ఈత బాయి

**రాయికల్ మండలం జూలై,21 ( రిపబ్లిక్ న్యూస్)**
సమాజం పట్ల బాధ్యతతో మానవతా విలువలకు అద్దం పడుతూ,జాతీయతా విలువల పై విమర్శనాత్మకంగా డాక్టర్ ముత్యం పేట గంగాధర్ రచన ఈతబాయి కవిత్వం నిలుస్తుందని జగిత్యాల జిల్లా రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు.తెలంగాణ తెలుగు పరిశోధక మండలి జగిత్యాల వారు ప్రచురించిన ఈతబాయి పుస్తకాన్ని మంగళవారం రచయిత ముత్యం పేట గంగాధర్ అందించిన సందర్భంగా మహేశ్వర శర్మ మాట్లాడుతూ, ఉన్నత పాఠశాల సుద్దపెల్లి లో తెలుగు భాష బోధన చేస్తున్న గంగాధర్ మల్యాల మండలం తక్కళ్ళపెల్లి గ్రామ వాసులని,తెలంగాణ ప్రాంత వాడుక భాష పదాలను ఉపయోగించి తాను రాసిన యాభై తొమ్మిది కవితలను ఈతబాయి సంపుటిగా వెలువరించారని వివరించారు. ఈతబాయి కవిత లో చిన్నతనంలో గ్రామీణ ప్రాంతాలలో పిల్లలు వేసవి కాలంలో ఈత కు వెళ్ళు అంశాన్ని వర్ణిస్తూ, "అంబటాళ్ల నుంచి గండ్లనే మా యాడకట్టు పోరగాండ్లకు బుర్రకాయ గట్టి ఈతలు నేర్పించటోళ్లం గడ్డమీది కెళ్ళి కీకలేసుకుంట దుంకుడు సూరుగొట్టుడు""



అంటూ తెలంగాణ ప్రాంత వాడుక భాష పదాలను ఉపయోగించారు. "నాయిన్న అంగీ" కవిత లో తన తండ్రి అంగీ తొడుక్కోవాలన్న చిన్న పిల్లాడి ఆతృత ను నాన్న కష్టం పేదరికమును వివరించారు.ఈ పుస్తకం లో ప్రచురితమైన కవితలన్నీ మన కన్నుల ముందు కదలాడే సంఘటనలు గా కనిపిస్తాయని సమాజంలో చైతన్యం కలిగించే మరింత గాఢమైన కవిత్వం గంగాధర్ వెలువరించాలని మహేశ్వర శర్మ ఆశిస్తూ అభినందనలు తెలిపారు.




## తప్పుడు రిజిస్ట్రేషన్తో నిజమైన భూమి హక్కుదారులు కాలగిరి అనసూయ గంగారెడ్డి లను

# మోసం చేస్తున్నరాయికల్ మునిసిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్

### ఆరోపించిన కలగిరి గంగారెడ్డి

**రాయికల్ మండలం జూలై21 ( రిపబ్లిక్ న్యూస్)**
భూముల విలువ పెరగడంతో అధికారులు లంచాలు తీసుకుని దొంగ రిజిస్ట్రేషన్ చేసేన ఉదాంతం జగిత్యాల జిల్లా రాయికల్ తాసిల్ కార్యాలయంలో జరిగింది వివరాలలోకి వెళితే కలగిరి అనసూయ గంగిరెడ్డి డాక్యుమెంట్ నెంబర్ 1666/ 2019, 4 68 గజాల స్థలమునకు పర్మిషన్ గురించి 1,08970 రూపాయలు చెల్లించినాను నేను పర్మిషన్ అడగగా రాయికల్ మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంతో పై సూచికలు చూపిన 2,3, ఎమ్మార్వో రాయికల్ ఇచ్చిన నోటీసులు చూడకుండా నాకు





పర్మిషన్ ఇవ్వడం కుదరదని డాక్యుమెంట్ సెంటర్ 5746 తేదీ 14 -11- 2017 తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్న కటకం రాజేశం అనునాథడు దరఖాస్తు చేశాడని కోర్టుకు వెళ్ళమని లేటర్ ద్వారా మున్సిపల్ కమిషనర్ తెలియజేసినాడు జడ్జిమెంట్ పవర్స్ ఉన్నప్పటి రాయికల్ తాసిల్దార్ మహేష్వర్ అది తప్పుడు డాక్యుమెంట్ అని వివరించిన అది వినకుండా లంచం తీసుకుని నిర్లక్ష్యంతో రిజిస్ట్రేషన్ ఇచ్చినందున వెంటనే అతనిపై చర్యలు తీసుకొని మాకు ఇంటి నిర్మాణంకు అనుమతి ఇప్పించవలసిందిగా కాలగిరి గంగారెడ్డి ప్రజావాణిలో కలెక్టర్ ను కోరారు ఇలాంటి అవకతవకలు గతంలో తాసిల్దార్ మహేశ్వర్ చాలా తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసిండని అని వీటిపై ఎంక్వయిరీ చేసి నాకు న్యాయం చేయగలరు

# గుత్తి కోటలో 50 వేల సీడ్‌బాల్స్ వెదజల్లింపు






### పచ్చదనం పెంపునకు అటవీ శాఖ ప్రత్యేక కార్యక్రమం

**అనంతపురం/గుత్తి, జూలై 21: (రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి కోట పరిసరాలను పచ్చదనంతో నింపి, జీవవైవిధ్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సీడ్‌బాల్స్ వెదజల్లే కార్యక్రమం నిర్వహించారు. గుత్తి కోట ఎదురుగా ఉన్న వైర్‌లెస్ కొండ ప్రాంతంలోని లక్ష్మీ తీర్థం దిగువ భాగంలో సుమారు 50 వేల విత్తన బంతులను విసిరారు.
కార్యక్రమానికి ఇన్‌చార్జి అటవీ శాఖ రేంజ్ అధికారి, సోషల్ ఫారెస్ట్రీ అనంతపురం ఫ్లోరెన్స్ దీప ముఖ్య అతిథిగా హాజరై సీడ్‌బాల్స్ వెదజల్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అటవీ శాఖ రూపొందించిన విత్తన బంతులను గుత్తి కోట పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా వెదజల్లుతున్నామని తెలిపారు. వీటి ద్వారా భవిష్యత్తులో పెద్దఎత్తున మొక్కలు పెరిగి పచ్చదనం విస్తరించడంతో పాటు పక్షులు, వన్యప్రాణులకు ఆహారం, ఆశ్రయం లభిస్తుందన్నారు. పర్యావరణ సమతుల్యతకు ఇవి దోహదపడటంతో పాటు గుత్తి కోట పర్యాటక ఆకర్షణ మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.
గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్ మాట్లాడుతూ గుత్తి కోటను రాష్ట్రంలో ప్రముఖ వారసత్వ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే క్రమంలో ఈ కార్యక్రమం కీలక ముందడుగని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న జిల్లా అటవీ శాఖ అధికారులను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న గేట్స్ కాలేజీ యాజమాన్యం, ఎన్‌సీసీ విద్యార్థులు, మహర్షి దయానంద గురుకులం యాజమాన్యం, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమంలో గేట్స్ కాలేజీ మెకానికల్ బ్రాంచ్ ఎన్‌సీసీ ఇన్‌చార్జి రాజేష్, గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు, గేట్స్ కాలేజీ విద్యార్థులు, మహర్షి దయానంద గురుకులం విద్యార్థులు, సోషల్ మీడియా కన్వీనర్ శివ, ప్రకృతి ప్రేమికులు పాల్గొన్నారు. సుమారు వంద మంది కలిసి 50 వేల సీడ్‌బాల్స్ వెదజల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పచ్చని గుత్తి కోట నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు

# కేజీబీవీ జూనియర్ కళాశాల ప్రారంభం

## విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం ప్రాధాన్యం: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**అనంతపురం/పామిడి, జూలై 21: (రిపబ్లిక్ న్యూస్)**
పామిడి పట్టణంలో నూతన కేజీబీవీ బాలికల జూనియర్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుత్తి--పామిడి టీడీపీ ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరై కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, కేజీబీవీ విద్యార్థినులు వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే జయరాం, గుమ్మనూరు ఈశ్వర్ రిబ్బన్ కట్ చేసి నూతన కళాశాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు అమలు చేస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన పౌష్టికాహారంతో కూడిన మెనూను అమలు చేస్తున్నామని, సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్నామని



తెలిపారు. అలాగే రెండో విడత 'తల్లికి వందనం' పథకం కింద అర్హులైన తల్లుల ఖాతాల్లో రూ.15 వేల చొప్పున నేరుగా జమ చేయనున్నట్లు వెల్లడించారు.
విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, చదువే జీవితంలో నిజమైన ఆస్తి అని ఎమ్మెల్యే సూచించారు.





కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండి ఎదగాలని ధావన్ పల్లిలో గిరిజన శీతల భవాని పండుగను జరుపుకున్నా గ్రామస్తులు




**రాయికల్ మండలం జులై21( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ధావన్ పల్లి గ్రామంలో మంగళవారం గిరిజన సీతల భవాని పండుగను ఘనంగా జరుపుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండి, ఆర్థికంగా ఎదగాలని సీతల భవాని దేవతలకు గ్రామ ప్రజలు మాంసాహార నైవేద్యం సమర్పింజూచి.. మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గిరిజన లంబాడీలు ఆటపాటలతో ఎంతో సంతోషంగా తమ పండుగలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలవత్ ప్రసాద్ , ఉప సర్పంచ్ బానవత్ రవీందర్. పూజారి బానవత్ హంజర్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థుల శాంతియుత ప్రదర్శన పై పోలీసుల దాడిని ఖండించండి.

### ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బిజెపి ఫాసిస్టు పాలనను ఖండించండి
### -పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్

**సంగారెడ్డి జూలై 21 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ఈరోజు పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా, నెట్ మరియు ఇతరత్రా ప్రశ్నాపత్రాల లీకేజీల పై పార్లమెంట్లో చర్చ జరపాలని, జంతర్మంతర్ నుండి పార్లమెంటరీ వరకు శాంతియుతంగా జరిగే ర్యాలీని చెయ్యనివ్వకుండా, కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగించుకుని విద్యార్థులపై టీయర్ గ్యాస్ ను ప్రయోగిస్తూ లాఠీ చార్జ్ చేయడాన్ని ఖండిస్తూ, పీ డీ ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఐ బి సిగ్నల్ వద్ద నుంచి కొత్తబస్టాండ్ వరకు నిరసన ర్యాలీ చేయడం జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి కలకుంట్ల శ్రీకాంత్, మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుండి విద్యను పూర్తిగా భ్రష్టు పట్టిస్తూ కేంద్ర విద్యా వ్యవస్థలను నియంత్రణ చేయకుండా గత 20 రోజులకు పైగా నిరాహార దీక్షను కొనసాగిస్తున్నప్పటికీ కనీసం పట్టింపు లేకుండా విహరించడం సరైనది కాదు కాకుండా దేశ రాజధానిలో శాంతియుత నిరసన చేస్తున్న విద్యార్థులపై లాటి చార్జి బాష్పవాయులు ఫైరింగ్ వంటిది ఉపయోగించడం సిగ్గుచేటు ప్రశ్నించే గొంతుల గొంతుకలను అనుశివిస్తామని చూస్తే చూస్తూ కూర్చున్నామని అన్నారు దేశభక్తి అంటే దేశంలో ఉన్నటువంటి ప్రజలపై విద్యార్థులపై దాడులు చేయడం కాదని అన్నారు తక్షణమే కాక్రోస్ జనతా పార్టీ వారితో చర్చలు జరిపి నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర క్యాబినెట్ నుండి తక్షణమే ధర్మేంద్ర ప్రధాని తొలగించాలని అన్నారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనిల్, మరియు జిల్లా నాయకులు జేసిక, ప్రియ, సుమశ్రీ, తదితరులు పాల్గొన్నారు.




## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

### కుక్కే సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో జనసేన నేతల ప్రార్థనలు

**అనంతపురం/గుత్తి, జూలై 21: (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల ముంబైలో విజయవంతంగా శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో నిమగ్నం కావాలని కోరుతూ కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కుక్కే సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో జనసేన పార్టీ నాయకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆశీస్సులు పవన్ కల్యాణ్‌పై ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో ప్రజాసేవను కొనసాగించేలా దీవించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుత్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన అలివేలు ధరణికుమార్, యజ్ఞేశ్, దావగౌడు, మునిస్వామి, రాజేష్, కుళాయప్ప శేఖర్‌తో పాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అగ్నిప్రమాద బాధిత వ్యాపారిని పరామర్శించిన గుమ్మనూరు ఈశ్వర్



**అనంతపురం/గుత్తి, జూలై 21:( రిపబ్లిక్ న్యూస్)**
గుత్తి ఆర్ఎస్‌లో ఇటీవల అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దెబ్బతిన్న శ్రీనివాస సప్లయర్స్ యజమాని నారాయణను గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు, గుత్తి--పామిడి మండలాల ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ మంగళవారం పరామర్శించారు. బాధితుడి నివాసానికి వెళ్లి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి, షాపులో ఉన్న వ్యాపార సామగ్రి పూర్తిగా దగ్ధమై భారీ ఆస్తి నష్టం సంభవించడం బాధాకరమన్నారు. సుమారు రూ.40 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు తెలిసిందన్నారు.బాధిత వ్యాపారికి తగిన న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఈశ్వర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న సహాయాన్ని అందించే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ సూర్య ప్రతాప్, పట్టణ అధ్యక్షుడు ఎంకె చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల మారుతి ప్రసాద్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ రమేష్, రాజా, సోమశేఖర్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రీ-సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని మరింత వేగవంతం చేయాలి

**రైతులకు వేగవంతమైన సేవలందించి ప్రజా విశ్వాసాన్ని మరింత పెంచాలి -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**




**నంద్యాల బ్యూరో, జులై 21 (రిపబ్లిక్ న్యూస్):**
రీ-సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా వేగవంతంగా సేవలందించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ల్యాండ్ అండ్ సర్వే అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి. జయలక్ష్మి రీ-సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, ప్రజలకు అందిస్తున్న రెవెన్యూ సేవల పురోగతిపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ల్యాండ్ అండ్ సర్వే ఏడి శ్రీరామ్ తదితర అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రీ-సర్వే, 22ఏ భూ సమస్యల పరిష్కారం, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ తదితర లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రీ-సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానాలకు తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. జూన్ నెలతో పోలిస్తే జూలై నెలలో ప్రజల అభిప్రాయంలో సుమారు రెండు శాతం మేర మెరుగుదల నమోదైందని పేర్కొన్నారు. ఈ సానుకూల ధోరణిని కొనసాగిస్తూ ప్రజలకు మరింత నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియలో రైతులకు అవసరమైన సర్టిఫికెట్లు తహశీల్దార్లు, విలేజ్ సర్వేయర్ల ద్వారా ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేవల సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని చెప్పారు. కలెక్టరేట్ లేదా సంబంధిత ఏడి కార్యాలయాల పరిధిలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌ల ద్వారా రైతులకు నేరుగా ఫోన్ చేసి వారి సమస్యలను తెలుసుకోవాలని, వాటిని సత్వరమే పరిష్కరించడం ద్వారా ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసం, సానుకూల భావన మరింత పెంపొందేలా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రీ-సర్వే ప్రక్రియలో గణనీయమైన పురోగతి నమోదవుతోందని, ముఖ్యంగా ఆఫ్‌లైన్ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అలాగే పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేసి అర్హులైన రైతులందరికీ సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఆడ పిల్లలకు చదువు సమాజానికే వెలుగు



**బండి ఆత్మకూరు, జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):-** ఆడపిల్లల చదువు కుటుంబానికే కాకుండా సమాజానికి వెలుగు నిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, శక్తి టీం హెడ్ కానిస్టేబుల్స్ వెంకటేశ్వర్లు, ప్రసాద్, మహిళా కానిస్టేబుల్ లక్ష్మీదేవి, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుర్ రాఫీ అన్నారు. మంగళవారం స్థానిక ఏపి మెడల్ స్కూల్ నందు 'బేటి బచావో--బేటి పడావో' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బందితో కలిసి ఐసిడిఎస్ అధికారులు పాఠశాలలోని 7వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లలే అవనికి వెలుగు అన్నారు. ఆడపిల్లలు ఉన్నత చదువులు చదవడం వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కేవలం ఆడపిల్లలు ఉన్నత చదువులు చదివినప్పుడే ఆడపిల్లలకి మంచి భవిష్యత్తు, గౌరవం ఉంటుందన్నారు. ఆడపిల్లలు తల్లిదండ్రుల నమ్మకున్న వమ్ము చేయకుండ తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకు రావాలని కోరారు. బాలికల విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. 18 ఏళ్లు దాటిన తర్వాతే వివాహాలు చేసుకోవాలని , బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ఆడపిల్లలకు తెలిసి తెలియని వయసులో వివాహాలు చేస్తే అనారోగ్యంతో పాటు, పిల్లలకు కూడా అనేక అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఆడపిల్లల భవిష్యత్తుకు అన్ని రకాలుగా రక్షణ కల్పిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు అందరూ సహకరించాలన్నారు. పోక్సో చట్టం గురించి విద్యార్థులందరూ శక్తి టీం సిబ్బంది వివరించారు.చిన్న వయసులోనే ఆత్మవిశ్వాసంతో క్రమ శిక్షణతో కూడిన విద్య అలవర్చుకోవాలన్నారు. సమయపాలనతో పాటు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. చదువుతో పాటు నైతిక విలువలు సామాజిక బాధ్యతలను అలవర్చుకావాలన్నారు. సైబర్ క్రైమ్స్ గురించి ఫేక్ యాప్స్, ఫేక్ మెసేజెస్ ఆర్థిక నష్టాలు,పలు చట్టాల గురించి క్షుణ్ణంగా వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్స్1930, 112,100 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి సవివరంగా తెలియజేశారు . మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధుమణి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం: మంత్రి ఫరూక్

**-ఉచిత శస్త్ర చికిత్సల కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఫరూక్**

**-ముఖ్యమంత్రి పి 4 కార్యక్రమంలో భాగంగా 50 లక్షల విలువ చేసే 100 ఉచిత శస్త్ర చికిత్సలు.**





**నంద్యాల జూలై 21 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల మధుమణి ఆసుపత్రి ఆధ్వర్యంలో నంద్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో మధుమణి చారిటబుల్ సొసైటీ తరపున సోమవారం మొదలైన 36వ ఉచిత శస్త్ర చికిత్సల శిబిరంలో మొదటిరోజు చేసిన వైద్య పరీక్షలలో ఎంపికైన వారికి మంగళవారం నుండి శస్త్ర చికిత్సలు చేయడం ప్రారంభించారు. ఈ ఉచిత శస్త్ర చికిత్సల కార్యక్రమాన్ని మధుమణి ఆపరేషన్ థియేటర్ వద్ద రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి. ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి ఏటా ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ముఖ్యమంత్రి పి 4 కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం 100 కుటుంబాలలోని వారికి 50 లక్షలు విలువ చేసే 100 శస్త్ర చికిత్సలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వైద్యులు సేవా దృక్పథంతో పేదలకు సేవలు అందించాలని పిలుపునిచ్చారు. నంద్యాల నియోజకవర్గంలో పలు మండల కేంద్రాలలో ఆసుపత్రులను ఆధునీకరణ చేసి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ తమతోపాటు దేశంలో పేరెన్నిక గన్న ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు ఈ శిబిరంలో పాల్గొని అత్యున్నతస్థాయి ప్రమాణాలతో,అత్యంత ఖరీదైన పరికరాల వినియోగంతో శస్త్ర చికిత్సలు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు 200 మందికి ఉచితంగా ఓపిడిలో పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు, లయన్స్ క్లబ్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మధుసూదనరావు సేవలు నంద్యాల ఐఎంఏ కు గర్వకారణం అన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో ఈ స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్న వారు ఎవరూ లేరని ప్రశంసించారు. డాక్టర్ మధుసూదనరావు సేవలు వైద్యులకు స్ఫూర్తి దాయకమన్నారు. ఈ సందర్భంగా మధుమణి ఆసుపత్రి, నంద్యాల ఐఎంఏ తరపున మంత్రి ఫరూక్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్, నంద్యాల ఐఎంఏ మహిళా వైద్యుల విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, మధుమణి కుటుంబ సభ్యులు సింధు, చిత్తలూరు శేష ఫణి, ప్రభుత్వ పి 4 కార్యక్రమం కోఆర్డినేటర్ చెన్నయ్య,చికిత్సల కోసం వచ్చిన రోగులు వారి బంధువులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా పోలీసు సిబ్బందికి సీసీటీఎన్ఎస్ పై ప్రత్యేక శిక్షణ







**నంద్యాల క్రైం, జూలై 21, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నంద్యాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎస్. ఖాదర్ భాషా ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీసులు సీసీటీఎన్ఎస్ సిబ్బందికి పై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో సీసీటీఎన్ఎస్ వ్యవస్థ వినియోగం, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియలో డిజిటల్ విధానాల అమలు, డేటా నమోదు, సమాచార నిర్వహణ తదితర అంశాలపై పోలీసు సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లా పోలీసు శాఖలో సేవల నాణ్యతను మెరుగుపరచడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా సంబంధిత అధికారులు, శిక్షకులు, జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశ్రమలకు గడువులోనే అన్ని అనుమతులు మంజూరు చేయాలి

**పారిశ్రామిక పెట్టుబడులకు వేగవంతమైన అనుమతులే లక్ష్యం**

**పెండింగ్ పారిశ్రామిక సమస్యల పరిష్కారానికి శాఖల సమన్వయం అవసరం**

**పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, జూలై 21 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన అన్ని అనుమతులను నిర్ణీత సర్వీస్ లెవల్ అగ్రిమెంట్ కాలపరిమితిలోనే మంజూరు చేస్తూ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, భూ సమస్యలు, మైనింగ్ లీజులు, పర్యావరణ అనుమతులు, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు, వెబ్‌ల్యాండ్ నవీకరణలు, పర్యాటకాభివృద్ధి, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెయిన్ సిమెంట్స్, రామ్‌కో, జేఎస్‌డబ్ల్యూ, జయజ్యోతి, అల్ట్రాటెక్ సంస్థలకు సంబంధించిన మైనింగ్, భూసేకరణ, భూ రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, గ్రౌండ్‌వాటర్ ఎన్‌ఓసీ, రైల్వే సైడింగ్, అవుకు రిజర్వాయర్ నుంచి నీటి వినియోగానికి సంబంధించిన పెండింగ్ అంశాలను సమీక్షించి, వాటి పరిష్కారానికి రెవెన్యూ, గనులు, భూగర్భ జలాలు తదితర శాఖలు సమన్వయంతో సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిశ్రమలకు సంబంధించిన క్లియరెన్సులు, ఎన్‌ఓసీల కోసం దరఖాస్తు చేసుకునే పారిశ్రామికవేత్తలకు ప్రారంభ దశలోనే సరైన మార్గదర్శకాలు అందించి, సాంకేతిక లోపాల కారణంగా దరఖాస్తులు తిరస్కరణకు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రెయిన్ సిమెంట్స్, రామ్‌కో, జేఎస్‌డబ్ల్యూ, జయజ్యోతి సంస్థలకు సంబంధించిన మైనింగ్ లీజు ప్రాంతాల్లో ఉన్న డి-పట్టా, భూ వివాదాలను రెవెన్యూ, గనుల శాఖ అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గత రెండేళ్లుగా అసైన్మెంట్ కమిటీ సమావేశాలు జరగలేదని, కొత్తగా డి-పట్టాలు కేటాయించే పరిస్థితి లేదని తెలిపారు. వెబ్‌ల్యాండ్ రికార్డుల నవీకరణకు రెండు వారాల గడువు నిర్ణయిస్తూ, జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో ఎంట్రీలను సరిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ భూసేకరణ, మ్యుటేషన్ పెండింగ్ కేసులు, అవార్డు ప్రతిపాదనలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల వినియోగానికి సంబంధించి ఎన్‌ఓసీ మంజూరులో నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. భూగర్భ జలాల శాఖ నిర్దేశించిన ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదిక సమర్పించిన వెంటనే నిబంధనల మేరకు ఎన్‌ఓసీ ప్రక్రియను వేగవంతం చేస్తామని కలెక్టర్ రెయిన్ సిమెంట్ ప్రతినిధులకు తెలిపారు. ఎంఎస్ఎంఈల కోసం ప్లాట్ల కేటాయింపుకు సిద్ధంగా ఉన్న పారిశ్రామిక పార్కుల వివరాలతో సమగ్ర నివేదిక రూపొందించి, స్థానిక పారిశ్రామికవేత్తలకు పెట్టుబడి అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. శ్రీశైలం, సున్నిపెంట, పాణ్యం ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. సున్నిపెంటలో నాణ్యమైన హెల్త్ రిసార్టులు, హోటళ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని, పాణ్యం వద్ద వే-సైడ్ ఎమినిటీస్ అభివృద్ధి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పచ్చర్ల జంగిల్ క్యాంప్, శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో టూరిజం షాపులు, కేఫ్‌లు, సావనీర్ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని టూరిజం అధికారులకు సూచించారు. పునరుత్పాదక ఇంధన రంగంలో జెన్కో, సెయిల్, సెకి, గ్రీన్ రెన్యూవబుల్ ఎనర్జీ, హీరో గ్రూప్, ఇండోసోల్ తదితర సంస్థల ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. పంప్డ్ స్టోరేజ్, సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న లీజు ఒప్పందాలు, భూ సెటిల్మెంట్, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రక్రియలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సింగిల్ డెస్క్ విధానం కింద జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి మొత్తం 11 దరఖాస్తులు అందగా, వాటిలో 7 దరఖాస్తులకు ఇప్పటికే సంబంధిత శాఖల ద్వారా అనుమతులు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. మిగిలిన నాలుగు దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ సబ్సిడీ, పన్ను రాయితీలు తదితర పథకాల కింద జిల్లాలోని ఉత్పాదక, సేవారంగాలకు చెందిన ఎనిమిది యూనిట్లకు రూ.72.28 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను మంజూరు చేయడానికి కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, రెయిన్ సిమెంట్స్, రామ్‌కో, జేఎస్‌డబ్ల్యూ, జయజ్యోతి, అల్ట్రాటెక్ సంస్థల ప్రతినిధులు, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రఘురాం, లీడ్ జిల్లా మేనేజర్ (ఎల్‌డీఎం) అయ్యప్పరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిశోర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com